పత్రికాప్రకటన కాకినాడ, అక్టోబరు 22, 2020.

అధికారిగా, సామాన్యప్రజానికానికి ఎస్.ఆర్.శంకరన్ ఐఎఎస్ అందించిని సేవలు ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు.

గురువారం ఎస్.ఆర్.శంకరన్ ఐఎఎస్ జయంతి సందర్భంగా కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్లు జి.లక్ష్మీశ, కీర్తిచేకూరి, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశం సివిల్ సర్వీస్ అధికారుల్లో గర్వించతగ్గ గొప్ప వ్యక్తుల్లో శంకరన్ ఒకరని అన్నారు. అధికారిగా ఆయన అందించిన సేవలను, స్ఫూర్తిని అందరు ముందుకు తీసుకువెళ్లాలని కలెక్టర్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ పరిపాలనలో తనకంటూ ప్రత్యేకతను ఎస్.ఆర్.శంకరన్ ఐఎఎస్ సంపాదించుకున్న గొప్ప వ్యక్తి అన్నారు. సివిల్ సర్వీస్ అధికారిగా ఐటిడిఏ, సాంఘీక సంక్షేమల, ఎస్.సి, ఎస్.టి సబ్ ప్లాన్ వంటి నూతన వ్యవస్థలకు శంకరన్ నాంది పలికారని జేసి తెలిపారు. పరిపాలన కాకుండా సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించడంలో శంకరన్ ఎంతగానో కృషి చేశారని అన్నారు. పరిపాలన రంగంలో ఎస్.ఆర్.శంకరన్ ఆశయాలు నేటి అధికారులకు స్ఫూర్తి నిస్తాయని జేసి తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్.సి, ఎస్.టి మోనిటరింగ్ కమిటీ సభ్యులు నక్కాచిట్టిబాబు, ఉద్యోగ సంఘ నాయకుడు బూరిగ ఆశీర్వాదం, ఇతర దళిత సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)